క్లుప్తంగా

ఈపీఎఫ్‌పై నేడు అవగాహన

కుషాయిగూడ: ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్‌పై శుక్రవారం చర్లపల్లి పారిశ్రామికవాడలోని చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ (సిఐఏ) ఆడిటోరియంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈపిఎఫ్ అధికారి సి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల పెన్షన్, డిపాజిట్ లింక్, ఇన్సూరెన్స్ వంటి పథకాలపై పెన్షన్‌దారులకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సొంత నిధులతో విద్యుత్ సౌకర్యాలు



సొంత నిధులతో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం

బోడుప్పల్: బీఆర్ఎస్ 19వ డివిజన్ ఇన్‌చార్జి బొమ్మక్ విశ్వనాథ్ తన సొంత నిధులతో ఈస్ట్ బృందావన్ కాలనీలో త్రీ ఫేస్ కరెంట్ సౌకర్యాన్ని కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమష్టి కృషితో కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించుకోవాలని సూచించారు.

బ్రహ్మోత్సవ వైభవం



ఉప్పల్: ఉప్పల్ శ్రీ కరిగిరి వేంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలు రెండోరోజు గురువారం వేడుకగా జరిగాయి. భక్తుల కోలాహలం మధ్య వేడుకలు కన్నుల పండువగా జరిపించారు. ఆలయ ధర్మకర్త కందాడై శ్రీనివాసాచార్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసారు.

ఘనంగా శ్రీ పంచమి పర్వదిన వేడుకలు



అలంకారంలో జ్ఞానసరస్వతీ దేవి అమ్మవారు

మల్కాజిగిరి: శ్రీ పంచమి పర్వదిన వేడుకలు అనంత సరస్వతీనగర్‌లోని జ్ఞానసరస్వతీ దేవాలయంలో ఘనంగా జరిగాయి. పూజా కార్యక్రమాలను అర్చకులు రాజశేఖరశర్మ, సాయి నిర్వహించారు.

అజ్మీర్ దర్గాకు ఛాదర్



మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండీ భాసీత్ ఖాన్ ఆధ్వర్యంలో అజ్మీర్ దర్గాకు వెళ్లుతున్న సందర్భంగా కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, జెరిపోతుల ప్రభుదాస్ చేతుల మీదుగా ఛాదర్‌ను భాసిత్ ఖాన్‌కు అందజేశారు. ఎండీ అల్తాఫ్, ఖాసిమ్, మున్నీర్, షర్ఫుద్దీన్, రషీద్, వాసుగౌడ్, పీఆర్, ప్రవీణ్, హుస్సేన్, ముబీబ్ పాల్గొన్నారు.

బోడుప్పల్ కమిషనర్‌కు ఉత్తమ కమిషనర్ అవార్డు



బోడుప్పల్: బోడుప్పల్‌నగర పాలక సంస్థ కమిషనర్ పద్మజారాణికి మేడ్చల్ జిల్లా ఉత్తమ కమిషనర్ అవార్డు వరించింది. గురువారం ఈమేరకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీష్ చేతుల మీదగా ఆమె అవార్డు అందుకున్నారు.

సరస్వతీ దేవిని ఆరాధిస్తే సకల శుభాలు



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

రామంతాపూర్: చిన్న చెరువు ప్లే గ్రౌండ్‌లో గురువారం సరస్వతీ దేవి పూజ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి జయంతి వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు బండారు శ్రీవాణివెంకట్రావు, కక్కిరేని చేతనహరీష్, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజా సమితి ప్రతినిధులు రాంప్రకాష్‌గుప్తా, భగవాన్‌సింగ్ పాల్గొన్నారు.

ఘనంగా రిపబ్లిక్‌డే వేడుకలు

ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల పరిధిలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం వేడుకలు వాడవాడలా వైభవంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, అన్ని పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రధాన కూడళ్లలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు చిత్తశుద్ధితో కృషి చేద్దామని ప్రతినబూనారు. వివిధ పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



మల్కాజిగిరి బాలుర పాఠశాలలో కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి భాష్యం పాఠశాలలో....



ఉత్తంనగర్‌లో కాంగ్రెస్ నేత సురేష్ యాదవ్



ఏఎస్‌రావునగర్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషరెడ్డి.



లిటిల్‌ఫ్లవర్ స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగుర వేసిన మేయర్



సర్కిల్ కార్యాలయంలో ఎమ్మెల్యే మైనంపల్లి



జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి



చర్లపల్లిలో మాజీ మేయర్ బొంతు రాంమోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి..



కాప్రా సర్కిల్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి



అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో చిన్నారుల ప్రదర్శన..



మల్లాపూర్ వార్డు కార్యాలయం వద్ద కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ ప్రభుదాస్..



చిలుకానగర్ డివిజన్ చౌరస్తాలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



ఉప్పల్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్‌నాయకులు..



ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో జెండావిష్కరిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి



ఈసీఐఎల్ వద్ద సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ అనురాగ్‌కుమార్..



ఎన్ఎఫ్‌సీ గ్రౌండ్స్‌లో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు..



చర్లపల్లి కేంద్ర కారాగారంలో జైల్ పర్యవేక్షణాధికారి సంతోష్‌కుమార్‌రాయ్..



అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్‌లు



ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న అల్వాల్ తహసీల్దార్ నాగమణి



నేరేడ్‌మేట్‌లోని సన్‌ఫ్లవర్ హాస్పిటల్‌లో..



వెంకటాపురం వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు

స్వీట్‌హౌజ్ యజమానిపై దాడి

కుషాయిగూడ: అప్పు ఇవ్వలేదని కొంతమంది యువకులు స్వీట్‌హౌజ్ యజమానిపై దాడి చేశారు.ఈ సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన మేరకు.. చర్లపల్లికి చెందిన టీఆర్ఎస్వీ నాయకుడు వంశీరాజ్ చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని బాలాజీ సోలారాం మిఠాయి భండార్‌లో స్వీట్లు కొనుగోలు చేసి డబ్బులు తరువాత ఇస్తానన్నాడు. అందుకు నిరాకరించిన స్వీట్‌హౌజ్ యజమాని మహావీర్ డబ్బులు కావాలని అడగడంతో కోపోద్రిక్తుడైన వంశీరాజ్ అతడిని రోడ్డుపైకి ఈడ్చుకొచ్చి దాడికి పాల్పడ్డాడు. మహావీర్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వంశీరాజ్‌తో పాటుగా దాడికి పాల్పడ్డ కేవీఎల్ఎన్ రావు, అభిషేక్, మధుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేశామని, నింధితులు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

ఉప్పల్: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యాపారి చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. ఉప్పల్ ప్రాంతానికి చెందిన అన్నపు రెడ్డి నర్సింహారెడ్డి(47) ఈ నెల 23 న ఉప్పల్‌లోని విజేత స్కూల్ నుంచి తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా అమర్ ట్రేడర్ వద్దకారు ఢీకొంది. ఈ ప్రమాదంలో నర్సింహారెడ్డి తీవ్రంగా గాయాలయ్యాయి. చికిత్స నిమిత్త ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధులకు పండ్ల పంపిణీ



గౌతంనగర్: ఎస్ఎస్ స్టార్ ఇన్నా డెవలప్‌మెంట్ సేవలు విస్తృత పరుస్తామని సంస్థ సీఈఓ జగన్ కుమార్, సీఓఓ అబ్దుల్ కలాంలు అన్నారు. గురువారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మిర్జాల్‌గూడలో సెయింట్ ఆంథోని వృద్ధాశ్రమంతోపాటు గౌతంనగర్ కాలనీలో ఉన్న తేజస్ ఫౌండేషన్‌లో పండ్లు పంపిణీ చేసి చేయూతను అందించారు. కార్యక్రమంలో సంస్థ ఏజీఎంలు శ్యాంసుందర్‌రెడ్డి, అంజద్ పాషా పాల్గొన్నారు.

ఘనంగా అరోరా ఫౌండేషన్ డే



రామంతాపూర్: గణేష్‌నగర్‌లోని అరోరా పీజీ కళాశాల ఫౌండేషన్ డేను గురువారం సరస్వతి దేవి పూజ చేసి ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.మాధవి , ఎంబీఏ, ఎంసీఏ విభాగాధిపతులు దేవేందర్‌రావు, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్టాపన వేడుకలు



గౌతంనగర్: జ్యోతినగర్‌లోని లక్ష్మీ గణపతి ఆలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు గురువారం భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఉదయం నుండి గర్తన్యాసము, ప్రతిష్టాపన, పూర్ణాహుతి, నీరాజనము, మంత్ర పుష్పము, తీర్థ ప్రసాదం, అన్నప్రదాన వితరణ కార్యక్రమాలు జరిగాయి.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వసంత పంచమి

మౌలాలి: ఓల్డ్ సఫిల్‌గూడలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు, వసంత పంచమి సందర్భంగా ఉచిత అక్షరాభ్యాస వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చంద్రమౌళి, ప్రిన్సిపల్ వై.జాన్ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మండప నిర్మాణ పనులకు శంకుస్థాపన

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మర్రిగూడ కమ్యూనిటీ హాల్‌లో అల్లూరి రాజిరెడ్డి సహకారంతో నిర్మించనున్న మండప నిర్మాణాన్ని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మర్రిగూడ కాలనీ వాసులు, బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళన



ఉప్పల్: ఉప్పల్ సర్కిల్ పరిధిలో పలు డివిజన్లలో అభివృద్ధి పనులు కేవలం శిలాఫలకాలకే పరిమితమవుతున్నాయని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. పార్టీ బ్లాక్-ఏ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. గురువారం చిలుకానగర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన శిలాఫలకం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళనకు దిగారు.

బాలుడి అదృశ్యం



వరుణ్ సందేశ్ (ఫైల్)

కుషాయిగూడ: ఇంటి నుంచి వెళ్లిన ఓ బాలుడు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన గురువారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నాగర్జుననగర్ కాలనీకి చెందిన తారావత్ వరుణ్ సందేశ్ (12) 7వ తరగతి చదువుతున్నాడు. గురువారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లిన బాలుడు తిరిగిరాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.